వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 54
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
నవంబర్ 12, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## మెనూ పాటించాల్సిందే..



8లో..

- పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి
- కలెక్టర్ పి.ప్రావీణ్య
- ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

వివరాలు2లో..

# మాకు నిమ్స్ కావాలి



- ఉత్తర తెలంగాణకే పెద్ద దిక్కుగా నిలువాలి



- ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి
- తక్కువ ధరలో పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందాలి
- ఎంజీఎంలోనూ వసతులు కల్పించాలి

కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అంటేనే పేద, మధ్య తరగతి జనానికి పట్టపగలు చుక్కలు కనిపించే పరిస్థితి నెలకొంది. కాసుల కక్కుర్తితో రోగుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. వైద్య సేవల పేరుతో అందినకాడికి దోచుకుంటున్నారు. రోగి కండిషన్ చెప్పకుండా లక్షల రూపాయలు తీసుకుంటూ..చివరి నిమిషంలో హడావిడి చేసి మరో ఆస్పత్రికి రెఫర్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. అప్పటికే ఆర్థికంగా చితికిపోయిన జనం 'పేదవాడి కార్పొరేట్ ఆసుపత్రిగా పేరుగాంచిన హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి'మెట్లు ఎక్కుతున్నారు. అయితే అంతదూరం ప్రయాణించడంతోపాటు వ్యయ ప్రయాసలకు గురవుతున్న రోగులు, వారి బంధువులు వరంగల్ లో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. అప్పడే ఉత్తర తెలంగాణ జిల్లాలే కాకుండా చుట్టుపక్కల ఉన్న ఇతర రాష్ట్రాలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందంటున్నారు. దీనితోపాటు ఎంజీఎంను కూడా అన్ని విధాల పునరుద్ధరించి అందులో పూర్తి వైద్య సేవలు అందించాలంటున్నారు. రాష్ట్ర రెండో రాజధానిగా దినదినాభివృద్ధి చెందుతున్న వరంగల్ లో నిమ్స్ తరహా కార్పొరేట్ ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి



8లో..

## మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతా

- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలిసి లక్ష్మీపురం మార్కెట్ సందర్శన



8లో..

## అతి ఉత్కృష్ట సేవా పతకానికి పోలీసుల ఎంపిక

- అభినందించిన సీపీ అంబర్ కిశోర్ ఝా

